జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, మార్చి 30 2024 పేజీలు : 6

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పోస్ట్ లపై పోలీస్ ప్రత్యేక నజర్



- విద్వేషకర పోస్టులు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు సోషల్ మీడియాలో
- పెట్టే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్: మార్చి 29(ప్రజా జ్యోతి): ప్రజలు, యువకులు, ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, పోస్టులు పెట్టవద్దని, అలా పెట్టిన వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మిగతా 2లో..

## పెద్దపల్లి ఎంపీగా గెలిపించండి

**కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటా**

**కార్మికుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి పరిష్కరిస్తా..**

**పెద్దపల్లి ఎంపీ బిజేపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్**



జ్యోతి నగర్ ప్రజా జ్యోతి మార్చి 29: కార్మికులందరికీ అండగా ఉంటానని, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం బిజేపి పార్టీ రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బసంతనగర్ కేశోరామ్ సిమెంటు ఫ్యాక్టరీ గేట్ వద్ద గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోమాస మాట్లాడుతూ కేశోరామ్ సిమెంటు కార్మికుల సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తానని కార్మికులకు నిత్యం తాను అండగా ఉంటానని చెప్పారు. తను కార్మిక బిడ్డనని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఇక్కడ పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, పర్మినెంట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.కార్మికుల సంక్షేమమే నరేంద్ర మోడీ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీరాం ప్రసాద్, దేవేందర్, మెరుగు నరేష్, తిప్పరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా

**త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తా**

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, మార్చి 29, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం రుద్రావరం ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ-స్వామి,రుద్రావరం గౌడ సంఘం అధ్యక్షుడు పార్వతి వేణు, నాగుల మనోహర్ పార్వతి సాయిలు, రుద్రవరం గౌడ సంఘం యువత అధ్యక్షుడు గాలిపెల్లి బాబు, వంకాయల మహేష్ ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి, శాభాష్ పల్లి గ్రామాల్లో ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా సంకేపల్లి, శాభాష్ పల్లికి వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మిగతా 2లో..

---



## రీడిజైన్ ల పేరుతో సిరిసిల్ల మిడ్ మానేర్ ద్వారా జలదోపిడి

**కౌలు రైతులపై బీఆర్ఎస్ కపట ప్రేమ**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నరసయ్య**

సిరిసిల్ల, మార్చి 29, (ప్రజాజ్యోతి): గత పదేళ్లుగా అధికారంలో ఉండి మల్కపేట రిజర్వాయర్ ను పూర్తి చేయకపోవడం వల్లే ఈ ప్రాంతం కరువుకు గురైందని బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్, కేటీఆర్ లోపభూయిష్ట నిర్ణయాల వల్లే ఈ పరిస్థితి దాపురించిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గడ్డం నరసయ్య ఆరోపించారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ కు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే మిగతా 2లో..

## నవదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్న జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్



జగిత్యాల , మార్చి 29 (ప్రజాజ్యోతి): జగిత్యాల అర్బన్ మండల్ మోతె గ్రామ శివారులోనీ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ దంపతులు నవదుర్గ అమ్మవారిని ధర్శించుకొని అమ్మవారికి అభిషేకం నిర్వహించి ఓడి బియ్యం సమర్పించారు. అమ్మవారి నిండు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ జిల్లా ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు.

# రీడిజైన్ ల పేరుతో సిరిసిల్ల మిడ్ మానేర్ ద్వారా జలదోపిడి

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ దారిలో ఒక పొలాన్ని సందర్శించి ' ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు ' అని వాఖ్యానించడం పట్ల కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. మేడిగడ్డ ప్రాజెక్టు లో మూడు పిల్లర్లు మరమ్మత్తులు చేయకపోవడం వల్లే నీరు అందక పంటలు ఎండిపోయాయని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. నిజానికి కాలేశ్వరం ప్రాజెక్టు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని, సరైన ప్రదేశంలో నిర్మించలేదని నిపుణులు చెబుతుండగా కేంద్ర డ్యామ్ సేఫ్టీ ఇంజనీర్ల బృందం కూడా పరిశీలించి సరైన ప్రదేశంలో నిర్మించలేదని వెల్లడించిన విషయం ప్రజలందరూ చూశారన్నారు. ప్రపంచంలో ఒక అద్భుత ప్రాజెక్టుగా ప్రచారం చేసి మూడేళ్లకే ప్రాజెక్టు కృంగిపోవడంతో ఇది కేసిఆర్ తెచ్చిన కరువు అని స్పష్టమైందన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి రూపకల్పన చేసిన 'ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు' నిన్న ఎంచిన స్థలంలోనే నిర్మాణం సాగిస్తే ఈ ప్రమాదం జరిగేది కాదన్నారు. కేసీఆర్ రీ డిజైనింగ్ పేరుతో సిరిసిల్లకు రావాల్సిన నీటిని ఇతర ప్రాజెక్టులు నిర్మించి మిడ్ మానేరు ద్వారా నీటిని దోపిడీ చేయడానికి పూనుకున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది నిధులు వెచ్చించి బూడిదలో పోసిన చందం చేసిందని, దీని వల్ల రైతులను అయోమయంలోకి నెట్టు, ప్రస్తుత కరువు రావడానికి, పంటలు ఎండిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్ లోపభూయిష్ట విధానాల వల్ల గత అక్టోబర్ 22న కాలేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కూలాయన్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు పూర్తిగా కూలిపోతుందని ప్రమాదాన్ని గ్రహించిన అధికారులు ప్రాజెక్టులోని నీటిని ఖాళీ చేశారని, దాని వల్లే మిడ్ మానేరు లోకి మీరు రాలేదని, భూగర్భంలో నీటిమట్టం తగ్గి, ఇటీవల వర్షాలు రాక పంటలు ఎండే పరిస్థితి వచ్చిందన్నారు. లోపభూయిష్ట నిర్ణయాలతో దోచుకోవడానికి, దాచుకోవడానికి కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేశారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టును ప్రపంచంలోనే అద్భుతంగా నిర్మించామని చెప్పిన మూడేళ్లకే అది కూలిపోయి ప్రపంచంలోనే ఒక వింతగా మారిందన్నారు. గత ప్రభుత్వ లోపాలను సరిచేస్తూ రాళ్లు రప్పలకు గుట్టలకు, లేఅవుట్ స్థలాలకు, యూనివర్సిటీ స్థలాల నిర్మాణాలకు సైతం రైతు బంధు ఇచ్చి దుర్వినియోగానికి పాల్పడిన విషయాన్ని గుర్తు చేస్తూ అసలు రైతులకు రైతుబంధు అందలేదన్నారు. అందుకే దీనిని గమనించి సాగు భూములకే రైతు బంధు అందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక చేసి రైతు భరోసా పథకం చేపట్టిందన్నారు. జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షునిగా ఈ విషయాన్ని పలుసార్లు అధిష్టానం ముందు చెప్పామని, ఐదు ఎకరాలకే పథకం వర్తించాలని సమావేశాల్లో సైతం చెప్పామని దానిపై ఇప్పుడు మాట్లాడవద్దని నేతలు కట్టడి చేశారన్నారు. రైతులపై కపట ప్రేమను ఒలకోబోస్తూ కంటి తుడుపు చర్యగా కపట నాటకంతో రైతుబంధు బంద్ అయిందని కేటీఆర్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజలు మార్పు కోరుతున్న సమయంలో బీఆర్ఎస్ అవినీతిని కూడా ప్రాజెక్టు భరించలేక పోయి కూలిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన విత్తనాల సబ్సిడీ, రైతు పనిముట్ల, ట్రాక్టర్లు, యాంత్రికరణకు నిధులు, పథకాలను ఎత్తివేసి గత ప్రభుత్వం భూస్వాములను బతికించడానికి రైతుబంధు పథకం తెచ్చారన్నారు. దళిత బంధు పేరుతో రైతుల సబ్సిడీలు, బీసీ బందు పేరుతో బీసీలకు సబ్సిడీలు నిలిపివేశారన్నారు. పాలన దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అధోగతికి గురిచేశారని అందుకే నేడు ఆ పార్టీలోని నాయకులందరూ బయటకు వస్తున్నారని, మేడిగడ్డ పిల్లర్లు కుంగడం, లిక్కర్ స్కాం, అవినీతి, ఫోన్ ట్యాపింగ్ భరించలేకే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతున్నదని అన్నారు. ఈ స్థితిలో రేవంత్ రెడ్డి పాలన చూసి ఓర్వలేకే కేటీఆర్ ఫస్టేషన్ కు గురవుతున్నాడని అన్నారు. ఇటీవల వడగళ్ల వర్షాలతో రైతులను ఆదుకోవడానికి సర్వే చేయాలని అధికారులను ఆదేశించడంతో సుమారు వెయ్యి ఎకరాలలో పంట నష్టం జరిగినట్టు తెలిసిందని దీనిపై అధికారులు జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేశారన్నారు. దానిపై ప్రభుత్వం ఆదుకునే చర్యలు చేపట్టనుందని గడ్డం నరసయ్య పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ కరువు ఎప్పుడు వస్తుందో ఎలా వస్తుందో కేటీఆర్ కు తెలియదని, ఇన్నాళ్లు కౌలు రైతులను దూరం కొట్టి ప్రస్తుతం కరువు పేరుతో కౌలు రైతులపై ప్రేమ చూపడం హాస్యాస్పదంగా ఉన్నదని ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తో పాటు జిల్లా మాజీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, నాయకులు వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, వెలుముల తిరుపతిరెడ్డి, నీలి రవి, గుజ్జె రమేష్, గడ్డం కిరణ్, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా

మొదటిపేజీ తరువాయి..

మీ ముందుకు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వచ్చానని మీరు నాపై నమ్మకం ఉంచి నన్ను వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను అన్నారు. గత పది సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో చెప్పినట్టుగానే మీలో ఒకడిగా ఉంటూ మీ ఇంటి బిడ్డగా ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తానన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని కళ్లారా చూసానని మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. 2014 సంవత్సరంలో మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని నేడు అప్పుల కుప్పగా మార్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందినది అన్నారు.. నేడు 6 లక్షల కోట్ల రూపాయల అప్పుగా చేసారని,దానికి మనం బ్యాంక్ లకు ప్రతి ఏటా 70 వేల కోట్ల చెల్లిస్తామన్నారు. ప్రజల మద్దతుతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంపై బావ బామ్మర్దులు కేసీఆర్ కేటీఆర్ ప్రభుత్వం కూలిపోవాలని శాపనార్థాలు పెడుతున్నారన్నారు.. గత ఎన్నికల్లో ఓడిపోయాం అన్న బాధలో ఉంటూ,ఒక వైపు టిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులందరూ చేజారుతున్న బాధ మరోవైపు ఉందన్నారు. మొన్న వరంగల్ లో కడియం శ్రీహరి కూతురుకు పార్టీ ఎంపీ టికెట్ ఇస్తే ఎంపీగా పోటీ చేయనని,బీఆర్ఎస్ వారు ఫోన్లు ట్యాప్ చేస్తూ మాటలు కూడా వింటున్నారని, భూ కబ్జా కేసులో ఉన్నాయని ప్రజలు మన వెంట లేరని వారు కూడా పార్టీ నుంచి వెళ్ళిపోతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతు భార్యాభర్తల మాటలు వ్యాపారస్తులు మాటలు సినిమా ప్రముఖులను రాజకీయ నాయకులు వేములవాడలో నా ఫోన్ కూడా టాప్ చేశారని ఆరోపించారు. టిఆర్ఎస్ వారు టిఆర్ఎస్ పార్టీ





నుండి తెలంగాణ పదం తీసివేసి బిఆర్ఎస్ గా మార్చినప్పుడే తెలంగాణ ప్రజల పేగు బంధం నుండి తెంచుకున్నారని అన్నారు. బతుకమ్మను తనే కనిపెట్టినట్లు కవిత చేసిందని,ప్రస్తుతం కవిత లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ చెయ్ తీహార్ జైల్లో, ఫోర్జరీ,ఛీటింగ్ కేసులో సంతోష్ రావు, బావ బామ్మర్దులు హరీష్ రావు కేటీఆర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లు కలసి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేస్ లో రోజుకు ఒక కథనం వినిపిస్తున్న వేళ మతి కోల్పోయి మాట్లాడుతున్న మాటలు తప్ప ఇంకోటి కాదన్నారు. 9వ ప్యాకేజీ పూర్తి చేయకుండా 10 ప్యాకేజీ 11 ప్యాకేజీ పూర్తి చేశారని,పక్కన ఎల్లంపల్లి ప్రాజెక్టు,ముంపు గ్రామాలకు ఎలాంటి ఉపాధి పరిశ్రమలు తేలేదన్నారు. గతంలో సెస్ లో అవినీతి అక్రమాలు 100 కోట్ల కుంభకోణం జరిగిందని మాట్లాడి, సెస్ లో ఉన్న అవినీతిని బయటకు తీస్తా అని, వారు ఇప్పుడు మళ్లీ మా ప్రభుత్వ వద్దకు రావడం వెనక ఉన్న మతలబు జరిగిందని ప్రశ్నించారు. సెస్ ను ఈఆర్ సి ట్రాన్కో లో విలీనం చేయాలని వస్తే అదేరోజు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడనని గుర్తు చేశారు. సెస్ ను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం చలికాలంలో ఏర్పడిందని, వేసవికాలం అయిపోయి వర్షాకాలంలో వర్షాలు పడకుంటే కరువు వచ్చిందంటే ఒక అర్థం ఉంటుంది కానీ ఇప్పుడు వర్షాలు పడడం లేదని వాళ్ళు చేస్తున్న వాదనలో నిజం లేదన్నారు.. వాళ్ళ మాటలు చూస్తుంటే బావా బామ్మర్దులు కలిసి రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని కంకణం కట్టుకున్నారని అనిపిస్తుందన్నారు. ముంపు గ్రామాల సమస్యలపై ఎన్నో రాజీలేని పోరాటాలు చేశామని, ప్రస్తుతం వాటన్నింటినీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దాం అన్నారు. అనుపురం గ్రామంలో మహిళా తల్లులకు కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో 1465 మంది శిక్షణ తీసుకుంటున్నారని అన్నారు. శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాంలో కుట్టే బాధ్యత ఇప్పించడం జరుగుతుందన్నారు. గ్రామాల నిర్వాసిత ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుని హోదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ముంపు గ్రామాల పరిధిలో నిద్ర చేసి అక్కడి ప్రజలకు ధైర్యాన్ని నింపారని గుర్తు చేశారు. ఎన్నికల తర్వాత స్పెషల్ ప్యాకేజీ తీసుకొని ముంపు గ్రామాల సమస్యల పరిస్కారనికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంపు గ్రామాల ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు,పరిశ్రమల ఏర్పాటులో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పోస్ట్ లపై పోలీస్ ప్రత్యేక నజర్

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ...ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని,సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దని కోరారు. అనవసర మెసేజ్లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. వాట్సప్ గ్రూప్ లలో విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మెసేజ్ లు పోస్ట్ చేసిన ఫార్వార్డ్ చేసిన ఫార్వార్డ్ చేసే వారితో పాటు గ్రూప్ అడ్మిన్ ల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ తరువున అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టడంజరుగుతుందన్నారు.సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని పోలీస్ వారికి తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది.ముఖ్యంగా యువత వారి యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని, సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్ జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి : సీఐ శ్రీనివాస్ గౌడ్

గంభీరావుపేట మార్చి 29 ( ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల పోలీసు స్టేషన్ పరిధిలో రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లో భాగంగా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్ జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు పలు సూచనలు, పాటించాల్సిన నియమాలపై పార్టీ నేతలకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రామ్మోహన్, పోలీస్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**కేటీఆర్ అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు**
**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ**

సిరిసిల్ల, మార్చి 29, (ప్రజాజ్యోతి): రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కేటీఆర్ అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ అన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో రైతులను అరిగోస పెట్టిన ఘనత బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. కూలిపోయే కాళేశ్వరం లాంటి కట్టడాలు కట్టి తప్పిదాలను కప్పిపుచ్చుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన బస్వాపూర్ రైతుల బాధలు అప్పుడు తెలియలేదా అని గుర్తు చేశారు. రైతులను ఆదుకోవాలని చెప్పడం శుభ పరిణామం అని, గత పది సంవత్సరాలు రైతులకు ఏం చేశారని నిలదీశారు. అప్పుడు



గుర్తుకు రాని రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారంటే శోచనీయం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంట నష్ట పోయిన బాలమల్లుపల్లే, బస్వాపూర్ రైతులను ఆదుకోని దద్దమ్మలు కాంగ్రెస్ ను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తాము నష్టపోయామని సిరిసిల్ల పట్టణంలో బిక్షాటన చేస్తే కేసులు పెట్టీ ఇబ్బందులకు గురి చేసిన చరిత్ర బీఆర్ఎస్ దే అన్నారు. సిరిసిల్లలో కొన్ని ప్రైవేట్ పంక్షన్లకు వచ్చిన కేటీఆర్, రైతులు ఏమైనా అనుకుంటారని వారిని పరామర్శించారన్నారు. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోతే ట్విట్టర్ లో సొల్లు చెప్పే కేటీఆర్ కు రైతుల పట్ల ప్రేమ లేదన్నారు. రైతులను ఆదుకోవాలని కోరితే వాళ్ళను కొట్టి సంకెళ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ది అని గుర్తు చేశారు. హరీష్ రావు తన నియోజకవర్గంలో కాల్వలు తవ్వి రైతులకు అండగా ఉంటే, రైతులను పట్టించుకోక కాల్వలు పూర్తి చేయక నీళ్ళు తేని కేటీఆర్ కాంగ్రెస్ ను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ మోసాలు, దోపిడీ వల్లనే రైతులకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. అన్నదాతలకు అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని, పంట నష్టపోయిన రైతులకు పది వేలు నష్ట పరిహారం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుర్మని లింగారెడ్డి, లింగాల భూపతి, నేరెళ్ల నరసింగం, మోర లక్ష్మీరాజం, గుగ్గిల శ్రీకాంత్, భైరనేని రాము, గుగ్గిళ్ళ భరత్, మునిగేల రాజు, గడ్డం మధుకర్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న బిజెపి అభ్యర్థి గోమాస

జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), మార్చి 29: కుర్తి మండలం కొత్తపల్లి ప్రాంతంలో ఉపాధి హామి పని చేస్తున్న కూలీలను పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందీ రాకుండా ఉపాధి కల్పిస్తున్న ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందనీ గోమాస శ్రీనివాస్ అన్నారు. ఈ సారి కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఉపాధి హామి కూలీలకు అండగా నిలబడతానని అన్నారు. ఇంకా శ్రీనివాస్ గొమాసే తో పాటు రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

## 1.60 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని, మార్చి 29 ( ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన రెండ్ల సుమలత కు 2.60 ఎల్ వో స ఇప్పించారు . మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలము కల్వచర్ల గ్రామానికి చెందిన రైన్ల సుమలత కు న్యూరో సమస్యకి సంబంధించిన1.60 ఎల్ ఓ సి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి ఒక లక్ష 60 వేల ఎల్ వో సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.

## జిల్లెల్ల చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేపట్టాలి**




సిరిసిల్ల టౌన్: మార్చి 29(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి తో కలసి ఆకస్మిక తనిఖీ చేసి చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.రానున్న లోక్ సభ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లా సరిహద్దుల్లో 06 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి జిల్లా గ్రీవియన్స్ కమిటీ కి అప్ప జెప్పడం జరుగుతున్నరు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. ఈ తనిఖీ లో ఎస్పీ వెంట ఎస్.ఐ సుధాకర్ సిబ్బంది ఉన్నారు.

# రామగుండంలో తుగ్లక్ పాలన

**అభివృద్ధిపై స్పష్టత ఇవ్వాలి**
**రెండు రోజులపాటు రైతు నిరసన దీక్షలు**
**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**




గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి): రామగుండం నియోజకవర్గంలో తుగ్లక్ పాలన నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు .గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరుతో ఈ ప్రాంతంలో పాలకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని ఈ క్రమంలో చిరు వ్యాపారులకు అన్యాయం జరిగితే తాము ఊరుకోబోమని హెచ్చరించారు. ఓల్డ్ అశోక్ థియేటర్ టాకీస్ పరిసర ప్రాంతంలో రాత్రికి రాత్రి పోలీసు పహారాలో కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని , సింగరేణి యాజమాన్యం గాని, కార్పొరేషన్ అధికారులు గాని కాంగ్రెస్ నాయకులు ఎవరు కూల్చి వేశారు స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు.కనీసం ఒక సమావేశం ఏర్పాటు చేయకుండా,ముందస్తు నోటీస్ ఇవ్వకుండా ఇష్టానుసారంగా కూల్చడం సరి కాదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు తలెత్తయని తలెత్తాయని చందర్ వాపోయారు. రైతుల బాధను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఆక్షేపించారు. ఈ విషయంపై శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతు దీక్ష చేపట్టినట్లు చెప్పారు. మంథని రామగుండం నియోజకవర్గాలలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని మార్గాల పద్ధతులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని చందర్ విజ్ఞప్తి చేశారు .విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్ ,పిటి స్వామి ,మాదాసు రామమూర్తి ,మెతుకు దేవరాజు ,కృష్ణవేణి, బొడ్డు రవీందర్ ,పీచర్ శ్రీనివాస్ , పర్లపల్లి రవి ,జే వి రాజు,దొమ్మేటి వాసు పాల్గొన్నారు.

## ఖని లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక గాంధీ నగర్ లోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షులు మోదిగంటి దామోదర్ రెడ్డి దివంగత నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్య దర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కేకును కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దశ నుండి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను నెమరు వేసుకున్నారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు.పార్టీ రామగుండం మున్సిపల్ అధ్యక్షులు కోటగిరి పాపయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు , నాయకులు గుండబోయిన ఓదెలు , కంది చంద్రయ్య ,పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎండి వాజిద్,పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రం అంకిరెడ్డి,నాయకులు చిటికెల రాజలింగం,పెగడపల్లి రాజనర్స్, కంది చంద్రయ్య, రాష్ట్రమహిళా నాయకురాలు నా రెడ్డి స్వరాజ్యం,కోసి నర్మద పాల్గొన్నారు.

## నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నియమితులైన జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్లపల్లి ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 28 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డిని అధిష్టానం ప్రకటించినందుకుగాను శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెర్లపల్లి ఆనంద్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ లు పేర్కొన్నారు. వారు గురువారం విలేకరులతో మాట్లాడారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు నేతృత్వంలో ఎంపీ అభ్యర్థి అయిన టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ యొక్క సత్తా చాటుతామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన జీవన్ రెడ్డి రాజకీయ రంగంలో అంచలంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అలంకరించి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనుక్షణం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుంటూ ప్రజల అభివృద్దే తన ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేసే గొప్ప నాయకుడని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు కు సన్మానం

మంథని, మార్చి29( ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమితులైన రాష్ట్ర ఐ.టి. శాఖా మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీ శ్రీధర్ బాబును మున్నూరు కాపు సంఘం మహాసభ నాయకులు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని ఆదర్శ



నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జాతీయ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమితులైన శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. గత ప్రభుత్వం నుండి మొదలు కొని నేటి వరకు మున్నూరు కాపుల అభివృద్ధి కోసం అసెంబ్లీలో చర్చించి, శాసనసభ ఎన్నికల్లో మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం మెనిఫెస్టోలో చేర్చి కార్పొరేషన్ ఏర్పాటు వరకు కీలక పాత్ర పోషించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం కూడా ప్రజలు మెచ్చే మెనిఫెస్టో ను శ్రీధర్ బాబు రూపకల్పన చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మున్నూరు కాపు సంఘం మహాసభ అధ్యక్షులు గడ్డి రాజశేఖర్, పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ కన్వీనర్ ఇనుముల సతీష్, భూపాల పల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు తుల్సేగారి తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుడు యేసుక్రీస్తు



మంథని రూరల్, మార్చి (ప్రజా జ్యోతి) : తనను సిలువ వేసి, తన దేహానికి శీలలు కొడుతున్న వారిని కూడా క్షమించాలని భగవంతుడిని వేడు కున్న మహోన్నత క్షమాగుణ సంపన్ను డు యేసుక్రీస్తు అని పాస్టర్ వల్లూరి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా సీయోను ప్రార్థన మం దిరంలో మానవుల కోసం యేసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. 'గుడ్ ఫ్రైడే' క్రైస్తవులకు పరమ పవిత్రమైన రోజని పేర్కొన్నారు. సమస్త మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల జాలి, అవధులులేని త్యాగం, సడలని ఓర్పు, శత్రువుల పట్ల క్షమాగు ణం అనే గొప్ప లక్షణాలను కలిగి ఉం డటం కరుణామయుడైన యేసుక్రీస్తుకే సాధ్యమైందని కొనియాడారు. ఈ లక్షణాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చు కోవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. శాంతి, సహనం, అహింస, సౌభ్రా తృ త్వాలను క్రీస్తు తన ఆచరణీయమైన జీవితం ద్వారా సమస్త మానవాళికి సందేశం గా ఇచ్చాడని ఆయన తెలి పారు. విభేదాలు, తారతమ్యాలు లేకుండా మనుషులంతా ఒక్కటిగా కలిసి ఉండేం దుకు యేసుక్రీస్తు బోధనలు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల మధ్యశాంతి, సామరస్యం విలసి ల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిన్ను వలే నీ పొరుగువానిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అంద రూ ఆచరించదగినవన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికి న ఏడు మాటలను ధ్యానించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పెంద్రు ప్రసన్నకుమార్, దూడ మహేష్, కల్వల సామ్యేల్, అజ్మీర దయారాజ్, మార్క్, గద్దల రాజేష్ సంఘ పెద్దలు అంకరి కుమార్, రామగిరి కుమార్ ఈర్ల సదానందం, ప్రేమ్ కుమార్, ప్రసాద్, రమేష్, దాసరి సదానందం, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు పితృవియోగం



జగిత్యాల , మార్చి 29 (ప్రజాజ్యోతి): జగిత్యాల శాసన సభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది హనుమంతరావు పరమపదించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు హనుమంతరావు భౌతికాయనికి పుల మాలలతో శ్రద్ధాంజలి ఘటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను పరామర్శించి ఓదార్చారు.



## సమతా సైనిక దళ్ సభ్యుడికి బిజెపి ఎంపీ అభ్యర్థి పరామర్శ

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 29: సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు కమ్మగిరి శ్రీకాంత్ ను పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. ఇటీవల మాజీ దివంగత ఎమ్మెల్యే మాలం మల్లేశం అనుచరుడు, దళిత ఉద్యమకారుడు కమ్మగిరి కేశయ్య అనారోగ్యంతో మృతిచెందగా, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ద్వారా విషయం తెలుసుకొని గోమాస శ్రీనివాస్ కమ్మగిరి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు కమ్మగిరి కేశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు జోహార్లు అర్పించారు, అనంతరం గోమాసే మాట్లాడుతూ కమ్మగిరి కేశయ్య సేవలు కొనియాడారు. దళిత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయే విషయంలో మంచి పాత్ర పోషించారని తెలిపారు. కేసయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్, సలహాదార్లు చిదురు వసంతరావు, దుర్గం లింగయ్య సభ్యులు చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్, సానపురి శ్రీనివాస్, రామటంకి విశ్వనాథ్, జిమ్మిడి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ పై సొంత పార్టీలో అసంతృప్తి

**టికెట్ ఇవ్వలేదని గుర్రుగా మాదిగలు**



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 29: పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ కాంగ్రెస్ పార్టీ నుండిఎంపీ టికెట్ ఇవ్వడంతో సొంత పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అదేకుటుంబానికి చెందిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు తన తండ్రి అయినగడ్డం వివేక్కు చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు అదే కాకుండా వివేక్ కుమారుడు గడ్డం వంశి కి ఎంపీ టిక్కెట్ ఇవ్వడం వల్ల గతంలో నుండి పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు టిక్కెట్లు పదవుల కొరకు పార్టీలు మారే వీరికి టికెట్లు ఇస్తే పార్టీ కొరకు పని చేసిన మా సంగతి ఏంటని పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తే భవిష్యత్తు లేదని కొందరు పార్టీ మారే పరిస్థితి లేకపోలేదు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అత్యధిక ఓటర్లు ఉన్నమని మాదిగలు ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ టికెట్ మాదిగలకే ఇవ్వాలని మొదటి నుండి డిమాండ్ చేస్తున్నారు అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం మాల కులానికి చెందిన గడ్డం వంశి కి టికెట్ కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించి మాదిగలసత్తా ఏంటో చూపించాలని ముందుకు సాగుతున్నారు ఇదే దుస్థితి కొనసాగితే గడ్డంవంశీకి ఎదురీత తప్పడం లేదు ఈ ఆందోళనలు ఎప్పుడు సద్దుమనుకుతాయి లేదా ఎంత దూరం తీసుకెళ్తాయో వేచి చూడాల్సిందే

# సమాచార హక్కు చట్టం నిర్వీర్యం

**ఓ అధికారికి తగ్గట్టుగా చట్టాన్ని రూపొందించుకొని నోటీసులు జారీ చేశాడని ...**
**సమాచార హక్కు చట్టాన్ని మండల పంచాయతీ అధికారి తుంగలో తొక్కుతున్నాడని ఆరోపిస్తున్న...**
**సిసిఆర్ జోనల్ సెక్రెటరీ నేవూరి రత్నాకర్...**

కోనరావుపేట మార్చి 29 (ప్రజాజ్యోతి): సామాన్యుడి చేతిలో వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ఓ మండల పంచాయతీ అధికారి తనకు తగ్గట్టుగా చట్టాన్ని రూపొందించుకొని నోటీసులు జారీ చేశాడని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, వరంగల్ జోనల్ సెక్రెటరీ నేవూరి రత్నాకర్ ఆరోపించాడు. ఈ సందర్భంగా నేవూరి రత్నాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి పంచాయతీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేయాలని నేవూరి రత్నాకర్, యశోద రాజు సయ్యద్ సలీం అను ముగ్గురు సిసిఆర్ సభ్యులము మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. ఏప్రిల్ నెలలో ఒకటవ తేదీ నుండి మూడవ తేదీ వరకు ఏదో ఒక రోజు రికార్డులు తనిఖీ చేసుకోవచ్చునని అధికారులు నోటీసులు జారీ చేశారని అన్నారు.



కానీ తనకు అధికారులు పంపిన నోటీసులో ఒకే వ్యక్తికి మాత్రమే రికార్డు తనిఖి కి అనుమతి ఇస్తామని, రికార్డు తనిఖీ సమయంలో ఫోటోలు, వీడియోలు తీయడం అనుమతించబోమని, నోటీసులో మండల పంచాయతీ అధికారి పేర్కొన్నారని రత్నాకర్ తెలిపారు. కాగా రికార్డుల తనిఖీకి ఒక్కరమే దరఖాస్తు చేసుకోలేదని ముగ్గురు వ్యక్తులు దరఖాస్తు చేసుకున్నామని, రికార్డుల తనిఖీ సమయంలో దరఖాస్తుదారులు కెమెరాలు ,వీడియోలు, ఫిల్ములు వినియోగించుకోవచ్చునని కేంద్ర సమాచార శాఖ చీఫ్ కమిషనర్ వహజత్ హబీబుల్లా 03 ఆగస్టు 2006న తీర్పును ఇచ్చారని, అంతేకాకుండా రికార్డులను దరఖాస్తు దారుడు ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చునని 31 జనవరి 2007న కేంద్ర సమాచార కమిషన్ మరోసారి తీర్పును వెలువరించిందని, ఒకవేళ రికార్డులలో ఉన్న సమాచారం తనిఖీ సమయంలో దరఖాస్తుదారునికి అర్థం కాకపోతే నిపుణుల సహాయం కూడా తీసుకోవచ్చునని కేంద్ర సమాచార కమిషన్ తీర్పును వెలువరించిందని తెలిపారు.కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పులను, జీవోలను అనుసరించకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా నోటీసులు జారీ చేసిన మండల పంచాయతీ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరాడు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





సిరిసిల్ల టౌన్: మార్చి 29(ప్రజా జ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 42 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు.బీసి,యస్సీ,యస్టీ లకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు అన్న పెట్టిన పార్టీ నేటికీ బడుగు బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు.పేదవాడు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు.సగం ధరకే జనతా వస్త్రాలు,అందరికీ పక్కా ఇళ్లనిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందాన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాజయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆడేప్ లక్ష్మి నారాయణ, కొనరావుపేట జడ్పీటిసి అభ్యర్థి మోతె బాలవ్వ,పట్టణ కోశాధికారి మోతె స్నేహారెడ్డి,పంజా బాలరాజు,మిద్దె ప్రకాష్,జెట్టి కొమురయ్య,గుజ్జ అశోక్,పండుగ స్వామీ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ఉపాధ్యాయుల దాతృత్వం

మంథని, మార్చి 29 (ప్రజాజ్యోతి) మంథని బాలుర గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు బాధిత కుటుంబానికి సహాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. నాగారం గ్రామానికి చెందిన అరేల్లి సంపత్ ఇటీవలే మృతి చెందగా, మృతుని యొక్క ఇద్దరు కుమారులు గురుకుల పాఠశాలలో చదువుతున్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి సూచనల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ నిజమైన వారసులని ఉపాధ్యాయులను అభివర్ణిస్తూ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి గిరిప్రసాద్, జి స్వామి, బి మహిదర్, పున్నం, ఆనంద్, జె రాజేష్ లు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్



కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్

జమ్మికుంట, మార్చి29( ప్రజా జ్యోతి): హుజురాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గురువారం నూతనంగా ఎన్నికైన గోస్కుల శ్రీనివాస్ ని శుక్రవారం కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. అత్యధిక మెజారిటీతో గెలిచిన గోస్కుల శ్రీనివాస్ ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి అభినందించారు... ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ఇంచార్జ్ జవాజి కుమార్ జెకె, నియోజకవర్గ ముదిరాజ్ యువజన నాయకులు జవ్వాజి చిరంజీవి,పిల్లి తిరుపతి లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు..

## ఖని లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక సెక్రెడ్ హార్ట్ చర్చి లో ఏసుక్రీస్తు వేషధారణలతో జీవన విధానాలను ఆవిష్కరించారు.ఏసుప్రభు వేషధారణతో నాటకం రూపంలో ప్రదర్శించారు. సెక్రెడ్ హార్ట్ చర్చి విచారణ గురువు ఫాదర్ గాలి రాయప్ప రెడ్డి, సేంట్ క్లేర్ పాఠశాల ప్రిన్సిపాల్ డొనీమిక్, ఫాదర్ రాజశేఖర్, దేవుని వ్యాఖ్యలను వివరించారు. చర్చి సమీపంలో ఈ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు గాలి ప్రిన్సెస్, ఎం జోజి, ఎం గ్రాజ్వియర్, కే ప్రభుదాస్, హరి ప్రసాద్, ఉదయ్ కిరణ్, విద్యాసాగర్, జాన్,



అనురాజ్, డి శ్రీనివాస్, తెరిస్సా, జ్యోతివాణి,గోదావరిఖని లార్డనగర్ ఎన్ టి పి సి, 8 ఇంక్లైన్ కాలనీ ,రామగుండం నుంచి క్రైస్తవులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ కి సోలార్ ఫ్యాన్ క్యాప్ బహుకరించిన వొడితల అభిమాని



జమ్మికుంట,మార్చి29( ప్రజా జ్యోతి): వేసవి కాలంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వేడి నుండి ఉపశమనం పొందేందుకు వొడితల వీరాభిమాని సాదుల రాంబాబు బహుకరించారు.. వేసవిలో చల్లదనం పొందుటకు దుబాయ్ నుంచి ప్రత్యేకమైన సోలార్ ఫ్యాన్ తెప్పించి క్యాప్ లో సోలార్ ఫ్యాన్ ని ఏర్పాటు చేసి వోడితల ప్రణవ్ కు సింగపూర్ లో తన నివాసంలో బహుకరించారు.అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోలార్ ఫ్యాన్ టోపీని ఉగాది సందర్భంగా అందజేసేందుకు అవకాశం కల్పించాలని ప్రణవ్ ను కోరాగా వెంటనే స్పందించిన ప్రణవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద కి వెళ్లుటకు అనుమతి తీసుకుంటానని హామీ ఇచ్చారు.



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

జగిత్యాల, మార్చి 29 (ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ సెక్రెటరీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సలహాదారులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులను తదితరులను జీవన్ రెడ్డి కలిశారు.

## విలేకరులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

**బీసీ సంక్షేమ సంఘం జిల్లాధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్**



కథలాపూర్, మార్చి 29(ప్రజా జ్యోతి): పత్రికా విలేకరులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బుధవారం ఇప్పపల్లి గ్రామంలో విలేకరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమంగా అటవీ, ప్రభుత్వ భూ కబ్జాలకు పాల్పడుతూ ఉండగా వార్తా కథనాలు రాస్తున్న పత్రిక విలేకరులపై దాడులు జరుపుతున్నారని, పర్యావరణానికి హాని కలిగించే విధంగా వ్యవహరిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై భూ కబ్జాదారుల పై అధికారులు నిఘా ఉంచి ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని కోరారు. విలేకరులపై దాడులు జరిగిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## ఓటు హక్కు వినియోగంపై కళా ప్రదర్శనలు

**డిపిఆర్ఓ వంగరి శ్రీధర్**



రాజన్న సిరిసిల్ల, మార్చి 29, (ప్రజాజ్యోతి): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పాటిస్పేషన్ (స్వీప్)కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై, ప్రతి ఒక్కరికి తమ ఓటు విలువను తెలిపే విధంగా, గ్రామీణ & పట్టణ ప్రాంత ఓటర్లకు చైతన్యం కల్పించడానికి 17-03-2 024 నుండి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కలకారులు రెండు టీం లచే నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం సిరిసిల్ల పట్టణంతో పాత బొయినిపల్లి మండలం దుంద్రపల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు.ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కుపై గొప్ప అవగాహనను పెంపొందిస్తున్నారనీ జిల్లా పౌర సంబంధాల అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు శ్రీదర్ రెడ్డి, రాములు, పొత్తూరి రాజు,గడ్డం దేవయ్య,పుదూరి సంజీవ్,అంతడుపుల ఝాన్సీ,అంతడుపుల లావణ్య,కిన్నెర శ్రీలత, అనుముల శిరీష,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన వినోద్ కుమార్ ను గెలిపించండి

**టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్.**

ఇల్లంతకుంట మార్చి 29 (ప్రజా జ్యోతి)నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి ప్రజల సంక్షేమం కోసం.అభివృద్ధి కోసం ఆరాటపడే విద్యావంతుడు బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ యూత్ నాయకుడు కృషి చేయాలని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ యూత్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014నుంచి 2019 వరకు బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకువచ్చాడని,



మనోహర్-కొత్తపల్లి రైల్వే లైన్ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఐదేళ్లు గా కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ నిధులు తీసుకురాలేదని.నవోదయ పాఠశాల, వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధి కోసం నిధులు తేలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని .రైతు రుణమాఫీ చేస్తామని చేయలేదని.. రైతుభరోసా ద్వారా రైతులకు ఇస్తామన్న 15వేల సాయం చేయలేదని అన్నారు.కరీంనగర్ ఎంపీగా విద్యావంతుడు అయిన బోయినపల్లి వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జిల్లా యువజన నాయకులు జక్కుల నాగరాజు, ఏనుగు రవీందర్ రెడ్డి,యువ జన విభాగం మండల నాయకులు. సాదుల్, ఏంద్ర చందన్, సావనపల్లి అనిల్ కుమార్, పట్నం శ్రీనివాస్,బాలకిషన్, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్, వొళ్ళలా వెంకటేశం,కూనబోయిన రఘు,పండగ భాస్కర్,మల్యాల శేఖర్,కుశ నరేష్,శశి,నాగరాజు, నరేష్ తోట తిరుపతి, అంజయ్య, మధు,కార్తీక్, శ్రీకాంత్,బర్ల రమేష్, సతీష్,లింగంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు

## కుల వృత్తుల సంక్షేమానికి కాంగ్రెసు ప్రభుత్వం భరోసా

**మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**



జగిత్యాల రూరల్, మార్చి 29 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అన్ని కుల వృత్తులను ప్రోత్సాహించేలా ప్రజలందరికి సంక్షేమ పథకాలు చేపడుతుందని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాయీబ్రాహ్మణ ఫంక్షన్ హాల్లో నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పెండెం మహేందర్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి హాజరై నూతన కార్యవర్గాన్నీ అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కుల సంఘాలను సమదృష్టితో చూస్తూ అన్ని వర్గాలను భలోపేతం చేయటానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం ప్రజల ఔన్నత్యాన్ని కాపాడుతూ సంఘాల భలోపేతానికి సీఎం కృషి చేస్తారని తెలిపారు. నాయీ బ్రాహ్మణులు ఐక్యతగా ఉంటే రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందవచ్చుని అన్నారు. నాయీ బ్రాహ్మణ కుల వృత్తికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందని ప్రభుత్వం కులవృత్తిపై ఆధార పడిన నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ జ్యోతిని ఘనంగా సన్మానించారు. జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మరిపెల్లి గంగరాజాం, సహాయ కార్యదర్శి మర్రిపెల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని నిరసన

- **హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలి**
- **అమ్మాయిలకు కాస్మొటిక్ చార్జీలు పెంచాలి**
- **పిడియస్ యు జిల్లా అధ్యక్షులు బత్తుల రాజు**

జమ్మికుంట, మార్చి29( ప్రజా జ్యోతి): హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని,హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని జమ్మికుంట, హుజురాబాద్ పట్టణలలో హాస్టల్ భవనాల ఎదుట పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బత్తుల రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణలలో హాస్టల్స్ సర్వే నిర్వహించారు.. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం కోసం పిడియస్ యు కరీంనగర్ ఉమ్మడి జిల్లా మొత్తం సర్వే నిర్వహించారు.. ఈ సందర్భంగా పిడియస్ యు జిల్లా అధ్యక్షులు బత్తుల రాజు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు అనేక సమస్యలు ఎదు



ర్కొంటున్నారని, వారికి మౌలిక సదుపాయాలు లేవని, అద్దె భవనాలలో ఇరుకు గదులలో హాస్టల్లో ఉండడం తోటి విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. పెరుగుతున్న ధరల కు అనుగుణంగా మెస్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అకినపల్లి నరేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 29 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి విశాల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మెట్ పల్లి మార్కెట్ యార్డులో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం వరి యాసంగి పంట కొనుగోలు ధర ఏ గ్రేట్ 2203 కాగా సాధారణ రకం 2183 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు.దీనినీ రైతులు దళారులకు అమ్మకుండా ధాన్యం కొనుగోలు సెంటర్లో కొనుగోలు జరిపి సద్వినియోగంచేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం అతిరం, డిసిఓ సత్యనారాయణ, ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, సెక్రెటరీ తాళ్ల పెల్లి ప్రవీణ్ , రాజయ్య అమాలి , దడువాయి,జాడు లతో పాటు తదితరులు పాల్గొన్నారు .

## కాకా కుటుంబం,కొప్పుల రామగుండం కు చేసిందేమీ లేదు

**బిజెపితోనే అభివృద్ధి సాధ్యం**

**బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస**

గోదావరిఖని, మార్చి 29 (ప్రజా జ్యోతి) : రామగుండం నియోజకవర్గానికి కాకా కుటుంబం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏమి చేయలేదని బిజెపి పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గోమాత శ్రీనివాస్ విమర్శించారు. గురువారం రాత్రి గోదావరిఖని శిశుమందిర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నుండి 15 సంవత్సరాలు ఎంపీగా వెంకటస్వామి నాయకత్వం వహించగా ఒకసారి వివేక్ ఎంపీగా నాయకత్వం వహించి ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రతి కార్యకర్త ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు ఆయన చెన్నూరు ఎమ్మెల్యేగా అన్న బెల్లంపల్లి ఎమ్మెల్యేగాj వారి పరిశ్రమలను ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వివారిస్తున్నారని ఆరోపించారు.వారి కుటుంబం నుండి ప్రజాప్రతినిధులుగా కొనసాగడం లేదనేది ప్రతి కార్యకర్త పార్లమెంట్ నియోజకవర్గం లో ఇంటింటా చెప్పి వారి నిజ స్వరూపాన్ని బయటపెట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ టికెట్ కు అధిష్టానికి అప్పజెప్పి పెద్దపల్లి అభ్యర్థిగా వంశీకృష్ణను తీసుకువచ్చారని ఆక్షేపించారు. కాకా కుటుంబానికి మాదిగ ,మాల ,నేతకాని సామాజిక వర్గం,వారి కుటుంబ పరిస్థితులు తెలియదన్నారు.అనంతరం గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రంలో వ్యాపారస్తులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ పార్టీ తన కుటుంబ పాలన తోనే ఈ ప్రాంతానంత దోచుకున్నారని తాము అధికారంలోకి వస్తే ఒక్క ఓపెన్ కాస్ట్ కూడా ఉండదని, అన్ని అండర్ గ్రౌండ్ గనులు ఉంటాయని హామీ ఇచ్చారు .కార్మికుల పిల్లలకే ఎక్కువగా ఉద్యోగలిపిస్తామని ఆనాడు ప్రజల మధ్యపలికిన కేసీఆర్ ఈనాడు ప్రాంతాన్ని బొందలగడ్డగా మార్చారన్నారని విమర్శించారు. మళ్ళీ ఈసారి కొప్పుల ఈశ్వర్ ను పార్లమెంటు అభ్యర్థిగా నిలబెట్టి ఓట్లు అడగడానికి వస్తున్నారని, ఒక్కసారి ఆలోచించి తగిన గుణపాఠం చెప్పి వచ్చే ఎన్నికల్లో కమల గుర్తుపై ఓటు వేసి గోమాస శ్రీనివాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకావాలని కోరారు .ప్రతి కార్యకర్త ఒక శక్తిగా యుక్తితో ముందుకు సాగి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రాజేందర్, మేరుగు హన్మంతుగౌడ్, పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్, బల్మూరి వనిత, క్యాతం వెంకటరమణ, కాశిపేట శివాజీ, కోమల్ల మహేష్ పాల్గొన్నారు.

# గేట్లు ఎత్తింది రేవంత్ రెడ్డి కాదు మా కెసిఆర్

**పవర్ పాలిటిక్స్ తప్ప పబ్లిక్ పట్టని పవర్ బ్రోకర్స్ వర్ణన**
**ఇకపై బిఆర్ఎస్ సాఫీ సఫేదా**
**కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివిఆర్**



మానకొండూర్,మార్చ్ 29 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ లో పేరుకుపోయిన చెత్త,చెదారం పది సంవత్సరాల పాటు అధికారాన్ని అనుభవించి, నేడు ప్రతిపక్ష పాత్ర పోషించలేని అసమర్థులు అధికార దాహం తప్ప, అంకిత భావం లేని స్వార్థపరులు, అవకాశవాదులు, పార్టీకి మోసం చేసే వారిని వదిలించుకోవడానికి పార్టీ అధినేత కేసిఆర్ గేట్లు తెరిచారు తప్ప, గేట్లు ఎత్తింది రేవంత్ రెడ్డి కాదని అన్నారు. పార్టీలో పేరుకుపోయిన మలినాన్ని వదిలించుకొని పార్టీ పూర్తిగా సాఫీ సఫేదా కావాలని, అప్పుడే పార్టీ మరింత బ్రహ్మాండంగా ముందుకు సాగడానికి దోహదం అవుతుందని భావించి వెళ్లే వారిని గౌరవంగా సాగనంపుతూ, భవిష్యత్తులో మళ్లీ రావడానికి అవకాశాలు లేకుండా శాశ్వతంగా బి ఆర్ ఎస్ పార్టీ వారిని దూరం పెడుతుందని పేర్కొన్నారు. ఇతర పార్టీలకు వెళ్లిన వారికి ఎలాంటి ప్రాధాన్యత ఉండదని, వారు బ్యాక్ బెంచీకే పరిమితమవుతారని అన్నారు. ఎవరైతే పార్టీలో పదవులు, అధికారం అనుభవించి పార్టీని వీడి బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో చేరారో వారికి ఆయా పార్టీలు టికెట్లు ఇచ్చి పోటీకి నిలబెట్టిన వారికి తెలంగాణ ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు. పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణను సాధించడానికి గొంగళి పురుగునైనా వెంటపెట్టుకుంటానని అన్నారు. దానిలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల నుండి ఉద్యమంలో కానీ, తెలంగాణ పునర్నిర్మాణం కోసం కానీ బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా సీనియర్ నాయకులను వారి అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని గౌరవంగా పార్టీలో చేర్చుకోవడం, తగిన సముచిత స్థానం కల్పించడం జరిగిందని అన్నారు. అధికారం ఉన్నంత కాలం అనుభవించి పార్టీకి ద్రోహం చేసి వెళ్తున్న వారికి పవర్ పాలిటిక్స్ తప్ప పబ్లిక్ పట్టని నాయకులు వెళ్తున్నారని, వారు పవర్ బ్రోకర్స్ గా అని వర్ణించారు. పార్టీని వీడి ఇతర పార్టీలోకి చేరిన నాయకులు వారు తమ పార్టీలో నుండగా అనుభవించిన పదవులను, ఇతర పార్టీలో చేరాక కలుగుతున్న పరిస్థితిని వివరించారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపిలకు అభ్యర్థులు కరువై మా పార్టీ నాయకులే దిక్కయ్యారని వారిని లాగి పార్టీ టికెట్లు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మండమైన పునాది బలము ఉందని, పార్టీ నుండి వెళ్లిపోయిన నాయకులతో పార్టీకి ఇప్పటికి ఒరిగింది ఏమీ లేదని, పార్టీలో చేరడం వలన పదవులు పొంది, విలువ పెరిగిందని అది ఆ నాయకులే గమనించుకోవాలని హితబోధ చేశారు. నాయకులతో నిర్మాణమైన పార్టీ మాది కాదని, బలమైన కార్యకర్తలతో నిర్మాణమైన పార్టీ మాదని, ఇతర ఏ పార్టీలకు లేని కార్యకర్తల బలం మా పార్టీకి ఉందని గుర్తు చేశారు. కడియం శ్రీహరి వారి కూతురు పార్టీకి రాజీనామా చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజి యాజమాన్య నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

**కళాశాల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**కళాశాల గుర్తిపు రద్దు చేయాలనీ డిమాండ్**
**టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**




జమ్మికుంట, మార్చి29( ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని జ్యోతిష్మతి కళాశాలలో డిప్లామా మొదటి సంవత్సరం చదువుతున్న ఎనగంటి అభిలాష్ అదృశ్యం అయ్యి తిమ్మాపూర్ గ్రామంలోని చైతన్య కాలేజి వెనుకాల వున్న వ్యవసాయ బావిలో తల లేని మొండెం తో మృతదేహం దొరకడం బాధాకరమని టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, దామరకుంట గ్రామానికి చెందిన ఎనగంటి రజిత– శ్రీనివాస్ ల పెద్ద కుమారుడు అభిలాష్ హాస్టల్ లో ఉంటూ చదువు తున్నాడని మార్చి1 రోజు తన కుమారునితో ఫోన్ మాట్లాడించాలని యాజమాన్యం ని కోరగా కళశాల లో లేడని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఒక్క రోజు గడిచిన మాట్లాడించక పోవడంతో తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దర్యాప్తు చేయలేదని, ఈ నెల 27 న తిమ్మాపూర్ గ్రామంలోని చైతన్య కళాశాల వెనుకాల వున్న వ్యవసాయ బావిలో తల లేని మొండెం తో మృతదేహం దొరకడం దానిని అభిలాష్ గా గుర్తించడం వెనుకాల యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు...కళాశాల యాజమాన్యంతో పాటు మరణానికి కారకులైన వారిని గుర్తించి చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రభు డిమాండ్ చేశారు.మృతుడు అభిలాష్ కుటుంబానికి కళాశాల యాజమాన్యం 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో ఉన్నటువంటి తల్లిదండ్రులు అందరిని ఏకం చేసి కళాశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ సంగుపట్ల మల్లేష్, టి జి పి ఏ నాయకులు కొమురయ్య, పేరెంట్స్ జిల్లెల్ల శంకర్, సిరిసిల్ల అంజయ్య, అనిల్ లు పాల్గొన్నారు...

# తిరిగి తిరిగి సొంతగూటికే చేరిన ఆరేపల్లి



మానకొండూరు మార్చి 29 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ శుక్రవారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ గుప్తా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆరేపల్లి మోహన్ మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా వైయస్సార్ ప్రభుత్వ హయాములో ప్రభుత్వ విప్పుగా పనిచేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీలో చేరారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ని ఆశించి భంగపడడంతో బిజెపిలో చేరి పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు. బిజెపిలో ఉండగా జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్ద పెద్దపల్లిలో తన సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా నుండడంతో అక్కడి నుండి ఎంపీ టికెట్ ని ఆశించారు. అక్కడ కలిగిన భంగపాటుతో శుక్రవారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరినట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్య నారాయణ,తీన్మార్ మల్లన్న, జిల్లా నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంకేపల్లి, అరేపల్లి సమస్యలపై ప్రభుత్వ విప్ 'ఆది' కి వినతి

వేములవాడ, మార్చి 29, (ప్రజాజ్యోతి): వేములవాడ విలీనమైన సంకేపల్లి, అరేపల్లి గ్రామాల ముంపు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఆయా గ్రామాల ముంపు నిర్వాసితులు కోరారు. శుక్రవారం గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రెండు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.

## దీపక్ జాన్ తో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుజిత్ కుమార్ భేటీ



కరీంనగర్, మార్చి 29, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మైనారిటీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందరబవంగా రాష్ట్ర మైనారిటీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన దీపక్ జాన్ కి సుజిత్ కుమారు శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పలు అంశాలపై చర్చించారు. పేద క్రైస్తవులు గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎదుర్కుంటున్న పలు రకాల సామాజిక ఆర్థిక సమస్యలపై రాబోయే రోజుల్లో దీపక్ జాన్ కార్యాచరణ ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుడిసె సదానందం ఎన్నిక



వేములవాడ, మార్చి 29, (ప్రజాజ్యోతి): వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుడిసె సదానందం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి విద్యాసాగర్ రావు ప్రకటించారు.మొత్తం 103 ఓట్లకు 98 మంది అడ్వకేట్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా గుడిసె సదానందం, ఉపాధ్యక్షుడిగా ప్రతాప సంతోష్, ప్రధాన కార్యదర్శిగా అవదూత రజనీకాంత్, సహాయ కార్యదర్శిగా గొంటి శంకర్, లైబ్రరీ సెక్రటరీగా గుజ్జ మనోహర్, స్పోర్ట్స్ అండ్ కలచరల్ సెక్రటరీగా నాగుల సంపత్కుమార్, కోశాధికారిగా బొడ్డు ప్రశాంత్, సీనియర్ ఈసీ మెంబర్లుగా ఎం.సుజాత, పంపరి శంకరయ్య, జె.శేఖర్, జూనియర్ ఈసీ మెంబర్లుగా నవీన్, రాకేశ్, వంశీకృష్ణ, లేడీ రిప్రజెంటేటీవ్ గా అన్నపూర్ణ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ నాయీమా నాసారి పాల్గొన్నారు.